Regd. No. H.N.L. 18

25.6.1993 శుక్రవారం 12 పేజీలు, సంపుటి 64 సంచిక 25, విడిప్రతి రూ. 2.00 లు

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

### ఈ తీగ లాగనిదే ఆ డొంక కదలదు!

## నంద్యాల ఖర్చు ఎవరిది?

ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహా రావు ఎన్నికైన నంద్యాల లోకసభ నియోజక వర్గంలో ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టిన సొమ్ము ఎక్కడిది? నంద్యాల ఎన్నికల కోసం తాను సుమారు కోటి రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు షేర్ బ్రోకర్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా ప్రకటించి సంచలనం సృష్టించారు. అయితే హర్షద్ మెహతా ఎటువంటి సొమ్ము తనకివ్వలేదని, నంద్యాల ఎన్నిక ఖర్చు అంతా రాష్ట్ర స్థాయిలోనే చూసుకున్నారని పి.వి. నరసింహా రావు అంటున్నారు. నంద్యాల ఖర్చు విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి గారిని అడిగితే ఆయన అటూ ఇటూ చూసి పిసిసి ఖర్చు పెట్టిందని

కొరవ 7 పేజీలో

# జనార్ధనరెడ్డికి ఢిల్లీ యోగం?

### తనకు తోడుగా పిలిపించుకుంటాడా పివి?

షేర్ బ్రోకర్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా నుంచి ప్రధాని పి.వి. నరసింహారావు కోటి రూపాయలు ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణ రాజధానిలోని కాంగ్రెస్ వర్గాల్లో కలవరం కలిగించింది. ముడుపుల వ్యవహారంలో చిక్కుకున్న ప్రధాని తన పదవికి తక్షణం రాజీనామా చేయాలని. ప్రతిపక్షాలు డిమాండ్ చేయటంతో వేడెక్కిన ఢిల్లీ వాతావరణ ప్రభావం రాజధానిలో కూడా కనిపించింది. నగరంలో వున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి పి.వి. నరసింహారావుకు తమ మద్దతు తెలియజేశారు. పిసిసి కార్యనిర్వాహక వర్గం కూడా అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధానికి మద్దతు తెలియ చేసింది. ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి హుటా హుటిన బయలు దేరి ఢిల్లీ వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్ధన రెడ్డి కూడా ఢిల్లీ పిలుపు మేరకు బయలు దేరి వెళ్లారు. మరుసటి రోజున ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకోవటంతో రాజధానిలో రాజకీయుల వెలితి కనిపించింది. ఢిల్లీలో ముఖ్యమంత్రి కోట్ల యమ బిజీగా వుండి ఆదివారం ఉదయానికి నగరానికి చేరుకున్నారు. ఢిల్లీలో కోట్ల వారి కార్యక్రమాలన్నీ పి.వి. చుట్టే పరిభ్రమించాయి. ఒక వేళ ప్రధాని మంత్రి రాజీనామా చేసే పక్షంలో ప్రత్యామ్నాయంగా కోట్ల విజయభాస్కర రెడ్డి పేరును పి.వి. నరసింహా రావు సూచిస్తారని పొగమంచు లాంటి వార్త అటు ఢిల్లీని, ఇటు హైదరాబాదును కప్పేసింది. దీంతో ఢిల్లీ కళ్లన్నీ కోట్ల పై పడ్డాయి. రాజధానిలో అయితే కోట్ల వర్గీయుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. కోట్ల గనక ఢిల్లీకి వెళితే ఇక్కడ ముఖ్యమంత్రి పదవి ఎవరిని వరిస్తుందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో నేదురుమల్లి జనప్రియులో తిరిగి సందడి కనిపించింది. ఢిల్లీలో కూడా నేదురుమల్లి అటు ప్రధాన మంత్రిని, ఇటు ముఖ్యమంత్రిని కలిసి రాజకీయ పరిస్థితి గురించి పలుమార్లు చర్చించారు. కోట్ల – జనార్ధన రెడ్డి సమావేశమైనప్పుడు రాష్ట్ర మంత్రి మండలి గురించిన ప్రస్తావన కూడా వచ్చిందంటున్నారు. అంతకు ముందే మంత్రి వర్గ విస్తరణ విషయమై కోట్ల వారు వై.ఎస్.తో చర్చించారు. నేదురుమల్లి మంగళవారం దాకా ఢిల్లీలోనే వుండడంటంతో ఆయనకు త్వరలో పదవి యోగం పట్టబోతుందన్న వార్తలు కూడా రాజధానిలో గుప్పుమన్నాయి. ప్రధానికి తోడుగా జనార్ధన రెడ్డి కేంద్ర మంత్రి వర్గంలో చేరుతారని, తర్వాత పరిస్థితుల్లో జనార్ధన రెడ్డి అవసరం ప్రధానికి ఎంతైనా వుందని ప్రచారం జరిగింది.

### ఉలిపికట్టె వై.ఎస్.

ఊరంతటిదీ ఒక దారైతే వై.ఎస్. రాజశేఖర రెడ్డిది మరో దారైంది. పి.వి. ముడుపుల వ్యవహారంలో వై.ఎస్. నోరు మెదపక పోగా ఢిల్లీలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కూడా వెళ్లలేదు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం ప్రకారం ఆయన కడప జిల్లా పర్యటనలో బిజీగా వున్నారు. వై.ఎస్. వర్గీయులైన ఎమ్మెల్యేలు కూడా పార్లమెంటరీ పార్టీ సమావేశానికి గైరు హాజరయ్యారు. వై.ఎస్.తో కోట్ల సయోధ్య కుదుర్చుకుంటున్న సమయంలో వై.ఎస్. అంటీ అంటనట్లు వ్యవహరించడం ముఖ్యమంత్రికి ఇబ్బంది కలిగించింది. ఈ ప్రభావం సయోధ్య పై పడ్తుందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇలా వుండగా ఢిల్లీ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ మరికొంత కాలం వాయిదా పడింది. ఈ నెలాఖరులో ప్రధాని రాష్ట్ర పర్యటన తర్వాత మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం వుంది.

Phone: 23538

**NCS** రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

రోహిణి నగర్, (ముత్తుకూరు రోడ్డు) నెల్లూరు - 524 003 (A.P).

ప్రముఖ భౌతిక శాస్త్ర అధ్యాపకులు

సి. మురళీకృష్ణ గారిచే ఫిజిక్స్ బోధన

**1993 - 94** విద్యా సంవత్సరమునకు

జూనియర్ ఇంటర్ అడ్మిషను జరుగుచున్నవి.

**14.6.93** నుండి జూనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభమైనవి

సీనియర్ ఇంటర్ క్లాసులు జరుగుచున్నవి.

సీనియర్ ఇంటర్ నందు చేరదలచిన వారికి ప్రవేశము కలదు.

గ్రూపులు: **M.P.C** మరియు **Bi.P.C.**

మీడియం: తెలుగు/ఇంగ్లీషు

బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి కలదు.

సెమి-రెసిడెన్షియల్ సౌకర్యము కలదు.

నెల్లూరులో నివశించు బాలికలకు బస్సు/వ్యాను సౌకర్యము కలదు.

- **K.S. Rao,** Correspondent

## రామతీర్థంలో లక్షమంది సముద్ర స్నానం

విడవలూరు మండలంలోని రామతీర్థంలోని శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష మందికి పైగా భక్తులు సముద్ర స్నానాలు చేశారు. అత్యంత అరుదుగా వచ్చే ఆదివారం అమావాస్య రోజును పురస్కరించుకొని రామతీర్థానికి భక్తులు విపరీతంగా వచ్చారు. అయితే రావటానికి మార్గం జనం పలుపాట్లు పడ్డారు. ఆర్టీసీ బస్సులు చాలలేదు; మంచినీళ్లకై అల్లాడారు. నామమాత్రపు పోలీసు బందోబస్తు ఏర్పాటైనా విజయవంతంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి.

# ఆత్మకూరులో మత చిచ్చు రేపుతున్నదెవరు?

ఆత్మకూరులో అది పనిగా మత కలహాలు ప్రేరేపించడానికి కొన్ని దుష్ట శక్తులు విఫల ప్రయత్నం చేస్తున్నాయి. ఎన్నిసార్లు నిరాశ ఎదురైనా, మళ్లీ మళ్లీ ప్రయత్నం చేస్తున్నాయి. మొన్న 22 తేది రాత్రి జరిగిన ఘర్షణ ఈ కోవకు చెందినదే! నాగులపాడు వెళ్తుండిన ఒక జీపును ఆపి జగన్మోహన రెడ్డి అనే యువకుడు లిఫ్ట్ అడిగాడట; ఆ జీపు డ్రైవర్ ఖాదర్ మస్తాన్ ఎక్కించుకోకుండా వెళ్లిపోయాడు. తర్వాత ఇద్దరూ ఎదురు పడినప్పుడు ఈ విషయమై వాగ్వివాదం జరిగి మస్తాన్‌ను కొట్టాడు. దానితో మస్తాన్ తరఫున కొందరు మూడు నాలుగు జీపులు ఎక్కి అంగళ్ల పై రాళ్లు రువ్వుతూ, కన్పడిన వారిని చితక బాదుతూ, వీధుల్లో స్వైర విహారం చేశారు. ఈలోగా జనం గుమికూడి, జీపులు ఆపి, లోపలున్న వారిని చితక బాది, ఒక జీపు ధ్వంసం చేశారు. అటు ఇటు ఐదు మందికి దెబ్బలు. ముస్లింలు దబ్బి పోయి పోలీసు స్టేషన్ పైకి దాడికి వెళ్లారు. సమయానికి ఆ దారిన వస్తుండిన కలెక్టర్‌ను ఘెరావ్ చేశారు. తర్వాత కలెక్టర్ గారు అందరికీ నచ్చ చెప్పి అదనపు పోలీసు బలగాలను రప్పించి ప్రశాంతత కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందర రామిరెడ్డి కూడా అందర్నీ పరామర్శించారు. 30 తేది వరకు స్కూళ్లకు సెలవు ఇచ్చి టౌన్‌లో 144 సెక్షన్ విధించారు. జగన్మోహన రెడ్డిని, అతని ఇద్దరు అనుచరులను అరెస్ట్ చేశారు. నెల్లూరు నుంచి వెళ్లిన పోలీసు వీధుల్లో గస్తీ తిరుగుతూంది!

మామూలుగా అయితే చిన్న ఘర్షణ ఇది. కాని అవకాశం కోసం పొంచి వుండి మత చిచ్చు రేపడానికి కాచుకొని వుండే నీచులు దాన్ని గాలివానగా మార్చారు. పోలీసులు ముందు ఈ దుష్ట శక్తులెవో కనిపెట్టి కఠినంగా శిక్షిస్తే తప్ప ఆత్మకూరులో ప్రజాజీవనం ఎప్పుడో ఒక రోజు అల్లకల్లోల మౌతుంది. గ్రామ పెద్దలు ముందు చూపుతో వ్యవహరించి ఈ ప్రమాదం నివారించాలి.

## జిల్లా వార్తలు

# అధికారుల కాహారమై అంతరించి పోతున్న వెంకటగిరి అడవులు

కాకులు దూరని కారడవులుగా పేరుపొందినవెంకటగిరి అడవులు పేరు గాంచాయి. అటవీశాఖాధికారుల పుణ్యమా అని భవిష్యత్తులో కాకులు నివాసముండేదుకు ఒక చెట్టు కూడ కనపడని స్థితికి చేరేట్లు వున్నాయి. వెంకటగిరి ఫారెస్ట్ సర్కిల్‌లో పనిచేసే వాచర్ మొదలుకొని డి.ఏ.యఫ్ వరకు అక్రమ సంపాదనకు అర్రులు చాచడం వల్లే ఈ స్థితి నెలకొంది. వంట చెరుకు, బొగ్గుకు విపరీతమైన డిమాండ్ వుండడంతో అవినీతికి అలవాటు పడ్డ అధికారులు ఈ వ్యాపారం చేసే వారికి ఈ అడవులను అనధికారికంగా తెగరాసిచ్చారు. రోజుకు ఒక్కొక్క ఏజంటు పదిబండ్లు కొట్టుకోవచ్చు. బండికి యాభై రూపాయల మామూలు ఇచ్చెయ్యాలి. ఈ లెక్కన రోజుకు పది మందికి పైగా ఏజంట్లు రోజుకు వంద బండ్లకు పైగా పచ్చటి వృక్షాలను నేలవాల్చి ముక్కలు చేస్తుంటె అడవులేం కనపడతాయి. కొన్ని రోజుల తరువాత ఎడారులుగా మారినా ఆశ్చర్య పోనక్కర్లేదు. కంచే చేను మేసినట్లు అటవీ శాఖాధికారులు చేస్తున్న పనిని అడ్డుకొనే వాడే లేడా!

### నిధులు మంజూరైనా పని ప్రారంభం కాలేదు

జంగల్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని సామెత చందాన వున్నాయి అల్లూరు ట్యాంక్ సప్లై ఛానల్ మరమ్మత్తు పనులు. ఏళ్ల క్రితం పూడి పోయిన ఈ ఛానెల్ పరిధిలోని పారుదల కాల్వలు, చెరువుల మరమ్మత్తు పనులు చేయుటకు దరిదాపులు సంవత్సరం క్రితం ఏడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అధికారులు టెండర్లు పిలుస్తారు; పనులు పూర్తవుతాయి; వ్యవసాయం చేసుకొనే సీజనంతా నీళ్లు అందుబాటులో వుంటాయని రైతులు ఆశపడ్డారు. కాని తొలి పంటకు నీరు సరఫరా చేయాల్సిన గడువు జూలై 15 తేదీ దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు పనులు మొదలెట్టిన పాపాన పోలేదు. ఈ సప్లై ఛానల్ క్రింద 35 వేల ఎకరాల భూమి సాగుబడిలో వుంది. పంట చేతికి రాను సంవత్సరానికి ఛానల్ ద్వారా 480 కుంటల నీరు కావాలి. రెగ్యులర్ 360 కుంటలు సరఫరా అవ్వాల్సి వుంటే కేవలం 180 కుంటలు మాత్రమే పారుదల అవుతున్నాయి; దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు కాల్వలుఎంత పూడి పోయి వున్నాయో తెలుసుకోవడానికి. గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఛానెల్ రిపేరు ఏదో ఒక కారణంతో వాయిదా పడుతూనే వుంది. గత సంవత్సరం వెల్లువకు సగం పంట హరించుకపోగా; ప్రపంచ బ్యాంకు నిధులతో సైడేరు ఛానెల్ మరమ్మత్తులు చేస్తున్నారని ఈ ఏడాది రెండవ పంటకు నీళ్లు ఇవ్వలేదు. దీనివల్ల వ్యవసాయం జీవనాధారం అయిన

కొరవ 7 పేజీలో

**తోట అమ్మకం**

సుమారు 56 యకరముల మామిడి, సపోట, చీనీ మరియు నిమ్మతోట (6 వ సంవత్సరం) నెల్లూరికి 30 కి. మీటర్ల దూరం పొదలకూరు సమీపంలో అన్ని వసతుల తోట అమ్మకమునకు కలదు. కావలసిన వారు సంప్రదించండి.

**N.S. REDDY**
Plot No. 3, New Military Colony
NELLORE - 4. Ph: 23714

# సంయుక్త ఫిలిమ్స్ లిమిటెడ్

రిజిష్టరు ఆఫీసు
2, భగరీదమ్మాల్ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు - 17

**Ph: 82 62 630, 82 65 892**

## షేర్ హోల్డర్లకు వివరణ

మా సంస్థలోని ఇండియాలో వున్న Share Holders ఎవరైనా వారి Shares అమ్ముకో దలచిన యెడల, వెంటనే మా ఆఫీసు అడ్రసుకు లెటరు ద్వారా తెలపండి. మీ Shares కొనడానికి సిద్ధముగా వున్న వారికి మీ Shares అమ్మి మీ పైకము వెంటనే Check / D.D. ద్వారా పంపగలము. ముందుగా లెటరు వ్రాసిన వారి Share లను ముందు అమ్మగలము.

*- Board of Directors*

## నెల్లూరు రచ్చబండ

### విమర్శకుడు

### రెండేళ్ల విజయోత్సవం

పి.వి. నరసింహా రావు ప్రధాన మంత్రిత్వం స్వీకరించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 21 తేదీ సాయంత్రం ఇందిరా భవన్‌లో డిసిసి అధ్యక్షుల వారు మొక్కుబడి సమావేశం జరిపారు. ఎవరికీ ఆహ్వానాలు లేవు. పిల్చినా కొద్ది మంది రాలేదు. పార్లమెంటు సభ్యురాలు కుమారి కె. పద్మశ్రీ, ఎమ్మెల్యే శ్రీ పత్రా ప్రకాశ రావు, డిసిసి అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డి మాత్రం హాజరైనారు. తలా నాలుగు మాటలు చెప్పి, సభ జరిపామనిపించి, ఎవ్వా ఇళ్లకు వెళ్లారు.

### నువ్వుల నాంది

జిల్లా రాజకీయాలలో రానున్న మార్పుకు శ్రీ నువ్వుల వెంకట రత్నం నాయుడు నాంది పల్కారు. తాను మాగుంట సుబ్బరామ రెడ్డి గారి పక్షాన చేరి ఆనం వారికి వ్యతిరేకంగా పోట్లాడతానని ప్రకటించారు. శ్రీ ఆనం సంజీవ రెడ్డిని తానసలు డిసిసి అధ్యక్షుడిగానే గుర్తించడం లేదని, హైదరాబాదు నుంచి పేరు వ్రాయించి తెచ్చుకొని పదవిలోకి రావడం తప్ప, ఎన్నికల్లో గెల్చారా, పెట్టారా అన్నది నువ్వుల పరిహాసం.

వెంకట రత్నం నాయుడు గారికి ఆనం వారికి ఎప్పుడూ ఉప్పులో నిప్పే. ఇదేమి కొత్త తగువు కాదు. కాని ఇంత కాలం జనార్దన రెడ్డి గారికి భయపడి కొంత, అంతగా నిల్చే వారు లేక కొంత నర్దుక పోతుండినారు. ఇంకొంత మాగుంట అంత లభించేటప్పటికి పర్టిక్గా బయటపడ్డారు, అంతే!

నువ్వుల ప్రకటనలో అర్థం కాని మతలబులు చాలా వున్నాయి. డిసిసి అధ్యక్షుడి పై తన పోరాటం జనార్దన రెడ్డికి ఇబ్బంది కల్గించని తీరులో వుంటుందా, అవసరమైతే ఆ తెగింపుకూ సిద్ధపడతారా అన్న సంగతి ఊహలకే వదిలేశారు. వెంకట రత్నం నాయుడు పైన అప్పుడప్పుడు ఫైలు ఫిర్యాయింపు వదంతులు రావడం ఎట్లా మామూలో, ఎవరి కొచ్చేవరికి జనప్రియలో అబెండెన్స వేసుకోవడమూ అట్లే మామూలు.

నువ్వుల తోటి, ఆనం వారి పై బహిరంగ యుద్ధ ప్రకటన చేసే వారు, వర్గ రాజకీయం చేసే వారు ఇంకెవరైనా

కొరవ 7 పేజీలో

# సారా ఉద్యమం పట్ల గవర్నర్ ఆవేదన ఆశ్చర్యం గొల్పుతూంది!

జిల్లాలో సారాయి ఉద్యమం తీరు తెన్నుల పరిశీలించేందుకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కె.సి. కృష్ణకాంత్ 24 తేది నెల్లూరు వచ్చారు. కృష్ణకాంత్ గారు సహజ సిద్ధంగా అభ్యుదయ భావకుడు. సోషలిజం, గాంధేయ సిద్ధాంతాలు రెండింటినీ జీర్ణించుకున్న మేధావి. సామాజిక సమస్యలు, పరిస్థితుల పై అత్యంత సునిశితమైన, విశ్లేషణాత్మకమైన పరిశీలన చేసి భాష్యం చెప్ప గల్గిన సాంఘిక తత్వవేత్త. ఆ ఇంటలెక్చువల్ థింకింగ్ ఫలితంగానే సారా వ్యతిరేకోద్యమం ఆయనను గాఢంగా ప్రభావితుణ్ని చేసింది. ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా, ప్రభుత్వాధినేత అన్న నిజం పట్టించు కోకుండా సారా ఉద్యమం పై వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన దానితో మానసిక సాన్నిహిత్యం పెంపొందించుకున్నారు. అంతగా భావ విలీనం చెందబట్టే, సారా నిషేధం తర్వాత ఉద్యమం నీరస పడటం ఆయన్ను బాధిస్తున్నది. ఎవరో చెప్తే వినడం కన్నా ఉద్యమం పరిస్థితులు, ఉధృతంగా పైకెగసి, ఉన్నట్లుండి చల్లారి పోవడం వెనకున్న కారణాలు అధ్యయనం చేయడానికి స్వయంగా నెల్లూరు వచ్చారు.

24 తేది మధ్యాహ్నం వచ్చి రాగానే, గెస్ట్ హౌస్‌లో తనను కలసిన



గవర్నర్ కెసి కృష్ణకాంత్‌ను స్వాగతిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రతి వ్యక్తినీ ఆయన ఉద్యమం గురించే అడిగారు. తన భావాలు విప్పి చెప్పారు. నిషేధాన్ని చట్టాలకు పరిమితం చేయక, చిత్త శుద్ధితో అమలు చేయడానికి ఏమి చేయాలో సలహా చెప్పమని అందర్నీ అడిగారాయన. జిల్లాకు వచ్చే దొంగసారా ప్రవాహానికి అడ్డు కట్ట వేయడానికి సూచనలిమ్మని కోరారు.

"ప్రపంచ విప్లవాలలో ఒకటిగా గుర్తింపు పొంద దగినది సారా ఉద్యమం; దేశ స్వాతంత్రోద్యమం కంటే కష్టతరమైనది దీని నిర్వహణ; ఇది విఫలం కావడానికి లేదు; రాజకీయ పార్టీలు విఫలమైనా, మహిళలు, మహిళా సంఘాలే దీన్ని ముందుకు తీసుక వెళ్లాలి; ఈ జిల్లా మహిళల మీద రాష్ట్ర మహిళలు ఎన్నో ఆశలు పెట్టుకొని వున్నారు. దేశం యావత్తు దీన్ని గమనిస్తున్నది; ఉద్యమం విజయవంతం కావాలంటే మహిళలు తమ ఇళ్లలో నుంచే పోరాటం మొదలు పెట్టాలి; తమ భర్తలు, కొడుకులను తమ ఇళ్లలోనే సంఘ బహిష్కారానికి గురిచేయాలి; కోపంతోనో, అసహ్యంతోనో చేసే పోరాటం కాదిది – తల్లికి బిడ్డ మీద, భార్యకు భర్త మీద వుండే ప్రేమతో చేసే ప్రేమ పూర్వక సత్యాగ్రహంగా మారాలి" ఇదీ గవర్నర్ గారి సందేశాలు, సంభాషణల సారాంశం. ఈ సాంఘిక సమస్య పట్ల ఆయన మనసులో వున్న ఆర్తి, ఆరాటం, ఆర్ద్రత చూస్తె ఆశ్చర్యం కల్గుతుంది. ఈ సమయంలో ఈ ఉద్యమం విఫలమైతే దాని ప్రభావం యావత్ ప్రపంచ మహిళా ఉద్యమాల పైనా వుంటుందని, తక్కిన విప్లవాలూ నీరసపడిపోతాయని ఆందోళన చెందుతున్నారాయన.

గవర్నర్ గారికి ఎంత ఆరాటం వుందో, జిల్లా రాజకీయ పార్టీలు, నాయకులలో అంత అలసత్వం వుంది సమస్య పైన. చర్చల్లో పాల్గొనక పోతే పోయారు, కనీసం గవర్నర్‌ను స్వాగతించడానికి కూడా ఆనం సంజీవ రెడ్డి, సివి శేషారెడ్డి, ఎమ్పీ కుమారి పద్మశ్రీ తప్ప మరొక పార్టీ నాయకుడు రాలేదు.

24 తేది మధ్యాహ్నం వరకు చర్చలతో గడిపిన గవర్నర్ గారు, సాయంత్రం 4 గంటలకు గుడిపల్లిపాడు వెళ్లి అక్కడి మహిళలతో వ్యక్తిగతంగా సంభాషించారు. 25 తేది ఉదయం ముత్తుకూరు మండలం బ్రహ్మదేవిలో ఒక పశువులాస్పత్రి భవనానికి, గోపాలపురంలో తుఫాన్ షెల్టర్‌కు రిబ్బన్లు కత్తిరించారు. ఇవి అప్పటి కప్పుడు అనుకొని పెట్టిన కార్యక్రమాలు. కస్తూరిబా కళాక్షేత్రంలో సారా ఉద్యమ సదస్సులో పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు హెలికాప్టర్‌లో తిరిగి వెళ్లి పోతారాయన.

ఉద్యమం, నిషేధం ఏ రూపం తీసుకున్నా, కృష్ణకాంత్ గారి ఆవేదన, రెడ్డి గారు, మాదాల జానకి రాం మంత్రి వెంట తిరిగారు.


కాలేజీలు తెరిచే సంతోష సమయంలో

ప్రియమైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతి



విద్యార్థులకు కేటాయించిన కొన్ని ప్రత్యేక రెడిమేడ్ వస్త్రాల పై కార్డు హోల్డరు డిస్కౌంట్

50%

జూన్ 15 నుండి జూలై 15 తేది వరకు మాత్రమే

కొత్తగా "విమల్ కార్డు" తీసుకొనే వారికి కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది.

విమల్ జంక్షన్

కాపువీధి
నెల్లూరు, ఫోన్ :25420

ప్రియా సిమెంట్ వినియోగదారులకు శుభవార్త!

కంప్యూటర్ టెక్నిక్‌తో త్రిపాపిడలో గట్టిదనం, నాణ్యత, పొదుపుగల సిమెంట్ తయారు చేసిన నిర్మాతలుగా పేరు పొందిన

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారు

ఇప్పుడు ఎక్కువ గట్టిదనం చాలా పటిష్టమైన నిర్మాణానికి

43 గ్రేడ్ సిమెంట్

ఉత్పత్తి చేసి అమ్మకాలు మొదలుపెట్టారు.

వినియోగదారులకు వారు ఖర్చుపెట్టిన ప్రతి రూపాయికి పూర్తివిలువ ఇవ్వగలిగింది ప్రియా సిమెంట్ మాత్రమే.

సాధారణ పోర్టులాండ్ సిమెంట్ 43 గ్రేడ్

అంటే మరింత గట్టిదనం! మరింత పొదుపు! మరింత నాణ్యత!



సిమెంట్ రంగంలో రారాజు

ప్రియా సిమెంట్


Priyadarshini Cement Ltd.
RAJBHAVAN ROAD, HYDERABAD – 500 482

# హోటల్ శివప్రియ

ఏ.సి.

పొగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్లు: 27111, 27112, 27113, 27114

25 - 6- 1993 తేది




5 వ వార్షికోత్సవం శుభ సందర్భంలో

మరింత అందంగా, శోభాయమానంగా తీర్చి దిద్దడమే కాదు -

మరిన్ని గదులతో విస్తరణ జరుపుకొని మీ సేవకై పునరంకితమౌతున్నది.

నెల్లూరులో మరే హోటల్‌లో లేని ఇండోర్ కార్ పార్కింగ్ అదనపు ఆకర్షణ.

శుచి, శుభ్రత, సర్వీసు శివప్రియ సహజసేవలే కదా!



వ్యవస్థాపకులు
చెరకుపల్లి పిచ్చిరెడ్డి

**రండి, ఆతిథ్యం స్వీకరించండి**

చెరకుపల్లి పద్మనారాయణ రెడ్డి
మేనేజింగ్ పార్ట్నర్

## శివప్రియకు శుభం కల్గాలని ఆశిస్తూ

1) శ్రీ మల్లికార్జున ఫైనాన్స్ కార్పొరేషన్
పార్ట్నరు: ముద్దాల శ్రీనివాసులు రెడ్డి
2) శివప్రియ ఫైనాన్షియర్స్
Mg. Partners: పాలుగుళ్ళ మాలకొండారెడ్డి
3) శ్రీ కామాక్షి కమర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్
Mg. Partner: రేబాల వెంకట రెడ్డి
4) శ్రీ సత్యనారాయణ ఫైనాన్స్ కార్పొరేషన్
Mg.Partner: పూటుకూరు బ్రహ్మారెడ్డి
5) శ్రీ ప్రజా ఫైనాన్స్ కార్పొరేషన్
పార్ట్నరు: ముద్దాల ప్రసాదు రెడ్డి
6) శ్రీ షిర్డి సాయి ఫైనాన్స్
Mg. Partner: C.V. రమణారెడ్డి
7) శ్రీ రామరాఘవ ఫైనాన్సు
Prop: P.V. సుబ్బారెడ్డి
8) చెరకుపల్లి వెంకట రెడ్డి
Rtd తాసిల్దారు, సూళ్లూరుపేట
9) చెరుకుపల్లి తిరుపతి రెడ్డి
శ్రీ కామాక్షి కమర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్
10) వై. పరంధామ రెడ్డి, B.E.
ఇరిగేషన్ డిపార్టుమెంటు, శ్రీకాళహస్తి
11) ఖాజ ఖాదర్ ఖాన్, A.C.A., ఆడిటర్
12) టి. అనూప్ కుమార్
బ్యాంక్ ఆఫ్ మధుర లిమిటెడ్
13) మారెడ్డి మాలకొండా రెడ్డి
ఫైనాన్షియర్
14) డి. హనుమంత రావు, B.A. B.L.
అడ్వొకేటు
15) డి.వి. రమణయ్య
ఇమేజెస్ ది ఫోటో లాండ్
16) కాటంరెడ్డి గోపాల రెడ్డి
శ్రీ మల్లికార్జున ఫైనాన్స్ కార్పొరేషన్
17) దుగ్గిరెడ్డి ప్రభాకర రెడ్డి,
ఫైనాన్షియర్
18) స్వాగత్ లాడ్జి
Prop: గువ్వల సుధాకర్ రెడ్డి
19) వెంకట రమణ విలాస్
పద్మావతి పతి ఫాస్ట్ ఫుడ్స్

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore. OFFSET Printing at Nayagara Paper Products (India) Limited.